SM – 173

II Semester B.A./B.Sc./B.Com./B.B.A./B.H.M./B.C.A./B.Sc.(FAD)
Examination, May/June 2018
(Freshers+Repeaters) (CBCS) (2014-15 and Onwards)

# LANGUAGE TELUGU – II
## Classical Poetry, Prose and Grammar

Time : 3 Hours                                                                 Max. Marks : 70

***Instruction** : All questions are **compulsory**.*

I. ఈ క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానములు వ్రాయునది. (10×1=10)

1) పోతన కాలము.
   1) 14 వ శతాబ్దము   2) 15 వ శతాబ్దము
   3) 16 వ శతాబ్దము   4) 18 వ శతాబ్దము

2) అష్ట దిగ్గజ కవులలో ఆద్యుడు (మొదటివాడు)
   1) నంది తిమ్మన   2) తెనాలి రామకృష్ణుడు
   3) పింగళి సూరన   4) అల్లసాని పెద్దన

3) శ్రీ కాళహస్తి మహత్మ్యమును రచించినది.
   1) ధూర్జటి   2) భట్టుమూర్తి
   3) అల్లసాని పెద్దన   4) తిక్కన

4) కంకంటి పాపరాజు రచించిన మీ పద్యభాగము
   1) నత్కీరుడు   2) ఇందీవరాక్షుడు
   3) సీతావివసము   4) గజేంద్ర మోక్షము

5) క్రొత్త సత్యనారాయణ చౌదరికి గల బిరుదము.
   1) పద్మశ్రీ   2) పద్మ భూషణ
   3) పద్మ విభూషణ   4) కళాప్రపూర్ణ

6) 'మా ఊళ్ళో రావిచెట్టు' పాఠ్యభాగ కర్త.
   1) రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ   2) దేవులపల్లి కృష్ణ శాస్త్రి
   3) జి.వి. కృష్ణారావు   4) మల్లంపల్లి సోమశేఖర శర్మ

7) నత్కీరునకు ఎవరి అనుగ్రహము వలన కైలాస పర్వత దర్శనము జరిగినది.
   1) శివుడు   2) పార్వతీదేవి
   3) సుబ్రహ్మణ్య స్వామి   4) వినాయకుడు

P.T.O.

8) త్యాగయ్య గారి గురువు.
   1) శొంఠి వెంకట రమణయ్య  2) సుబ్బరామ దీక్షితులు
   3) రామకృష్ణానంద స్వామి  4) గిరిరాజ బ్రహ్మం

9) మనోరమ తండ్రి.
   1) బ్రహ్మ మిత్రుడు  2) ఇందీవరాక్షుడు
   3) ప్రవరుడు  4) స్వరోచి

10) ఒక నిముషమైనా కన్ను మూయనిది.
   1) జువ్విచెట్టు  2) గంగరావి
   3) మఱ్ఱిచెట్టు  4) రావిచెట్టు

II. ఈ క్రింది వానిలో **మూడింటికి** సందర్భ సహిత వ్యాఖ్యలను వ్రాయునది. **(3×4=12)**

1) వినడే చూడడె తలపడే వేగరాడె.
2) కన్నదిగాదు విన్నయదిగాని సదాశివ మేమిసేయుదున్ ?
3) తలవ నాకేడుగడయును దాసెయనుము.
4) ఆయన జీవితమంతా ప్రధానంగా రామమయమైనది.
5) రాజులు లేరిచట ; రాజ్య లాభమును లేదు.

III. ఈ క్రింది ప్రశ్నలలో పద్యభాగము నుండి **ఒక** దానికి, గద్యభాగము నుండి **ఒక** దానికి సమాధానములు వ్రాయునది. **(2×8=16)**

**పద్యభాగము**

1) బ్రహ్మమిత్రుడు ఇందీవరాక్షుని శపించిన విధము వివరించునది.
2) సీత దుఃఖ పరవశత్వమును వివరించునది.

**గద్యభాగము**

3) నన్నయ తెలుగు సాహిత్యమునకు చేసిన సేవను వివరించునది.
4) కృష్ణ శాస్త్రి గారు తెలిపిన రావి చెట్టు ప్రాధాన్యమును వివరించునది.

IV. ఈ క్రింది ప్రశ్నలలో పద్యభాగము నుండి **రెండింటికి**, గద్యభాగము నుండి **రెండింటికి** సంక్షిప్తముగా సమాధానములు వ్రాయునది. **(4×3=12)**

**పద్యభాగము**

1) గజేంద్రుని రక్షించుటకై వెళ్ళిన శ్రీమహావిష్ణువు వెంట వచ్చిన వారెవరో వ్రాయునది.
2) నత్కీరునిని శివుడు శపించిన విధము వ్రాయునది.
3) లక్ష్మణుడు దుఃఖించిన విధము వివరించునది.

గద్యభాగము

4) హిందూ ధర్మమును ఆంధ్రులు పునఃప్రతిష్ఠించిన విధము వివరించునది.

5) త్యాగయ్య గారి భగవద్భక్తిని వివరించునది.

6) చిన్నయ సూరి తెలుగు సాహిత్యమునకు చేసిన సేవను వివరించునది.

V. ఈ క్రింది పద్యములలో ఒక దానికి భావము వ్రాయునది. (1×5=5)

1) లావొక్కింతయు లేదు ధైర్యము విలోలంబయ్యె బ్రాణంబులున్
రావుల్దప్పెను మూర్ఛ వచ్చె దనువున్ డస్సెన్ శ్రమంబయ్యెడిన్
నీవే తప్ప నితఃపరంబెరుగ మన్నింపందగున్ దీను నిన్
రావే యీశ్వర! కావవే వరద ! సంరక్షింపు భద్రాత్మకా !

2) నాభాగ్యంబిటులుండ గాదుది నినున్నత్యీరునిందూఅగా
నే భావ్యంబిక జాలు, నిక్కఅవుచేనిట్లైతి, నెందైనగా
నీ భైక్షంబున గ్రుక్షి బ్రోచుకొని దీనిందీర్చినేవత్తు, దే
వా ! భద్రంబగు నీకునన్నువ వేయన్నంగ్ర్సపామూర్తియై.

VI. a) ఈ క్రింది వానిలో మూడింటికి వ్యాకారణ కార్యములు వ్రాయునది. (3×3=9)

1) సందేహమయ్యె
2) లూలామాలపు మాటలు
3) విన్నయది
4) చిన్నవోయి
5) అన్నగరము

b) ఈ క్రింది పద్యపాదమునకు గణ విభజన చేసి యతిని గుర్తించి, అది ఏ పద్య పాదమో తెలుపునది. (1×3=3)

తల్లినిడించి పోయెదను దాపసకామినులార ! కూర్మిసం

c) ఈ క్రింది పద్యమునందలి అలంకారమును వివరించునది. (1×3=3)

చనగాళ్ళు రాక, చన కిక
జనదని ధేనువును బాయ జాలని వత్సం
బును బోలి జాలిగొని, "యో
జననీ, జననాథు గొలువ జనుదునె ?" యనుచున్.

---